తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
3 ఆగస్టు 2025
పేజీలు : 08

# ప్రజల వద్దకే పాలకులు

- సంక్షేమ పథకాల అమలు తీరుపై పరిశీలన
- రాష్ట్రానికి శని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్





**ఖానాపూర్ ఆగస్టు 03 (జనం సాక్షి) :** జనహిత పాదయాత్ర నియోజకవర్గం లోని జిల్లా సరిహద్దు బాదనకుర్తి గ్రామం నుండి ఆదివారం ప్రారంభమైంది. సుర్జాపూర్, మస్కాపూర్ గుండా సాగిన పాదయాత్ర పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగి తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ గత బి ఆర్ ఎస్ పాలకుల మోసాన్ని ఎండగట్టిందని అన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేని నాయకులు ప్రజల్లోకి ఎలా వెళతారని ఆయన సూటిగా ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరు అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని స్థానిక సంస్థల్లో ప్రభుత్వ పనితీరును క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని సూచించారు. పాలకులు ప్రజల వద్దకు వెళ్ళినప్పుడే వారి సమస్యలు తెలుస్తాయనే లక్ష్యంతో జనహిత పాదయాత్ర పేరుతో ప్రజల్లోకి వెళ్లడం జరుగుతుందని ఏఐసిసి ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు. ఆదివారం జనహిత పాదయాత్ర చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్రతో దేశాన్ని చుట్టుముట్టి ప్రజల మనోభావాలను ఆయన అవగతం చేసుకున్నాడని అన్నారు. నాయకుడు ప్రజల్లోకి వెళ్లినప్పుడే సమస్యలు తెలుస్తాయని వాటి పరిష్కారానికి కృషి చేయవచ్చుని గమనించిన రాహుల్ గాంధీ నాయకుడు ప్రజల్లోకి వెళ్లాలని ఆకాంక్షిస్తాడని తెలిపారు. అందులో భాగంగానే యాత్ర చేపట్టామని యాత్రలో కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు తీరుపై పూర్తిగా క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పాలకులే ప్రజల వద్దకు వచ్చి కష్టసుఖాలను తెలుసుకొని వాటి నివృత్తి కోసం కృషి చేయడం దేశంలోనే మొట్టమొదటిసారి అని పేర్కొన్నారు. దేశంలో ప్రజలను విచ్ఛిన్నం చేస్తూ రాజకీయం చేస్తున్నారని ప్రజలను ఏకతాటిపైకి తేవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ ల పని అయిపోయిందని జోష్యం చెప్పారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాష్ట్రానికి శనిలా పట్టిపీడిస్తున్నారని పేర్కొన్నారు. బిజెపి శాసనసభ్యులు వారి బాధ్యతను మరిచి వ్యవహరిస్తున్నారని అన్నారు. జనాభా తమాషా ను అనుసరించి రిజర్వేషన్ వర్తింపజేయాల్సి ఉండగా కేంద్రం సహకరించడం లేదని అన్నారు. అలాగే శాసనసభలో స్థానిక సంస్థలు, విద్య ఉపాధి రెండు అంశాలపై బిల్లులు ప్రతిపాదిస్తే వాటిని కేంద్రం పక్కన పెట్టిందని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో మెట్రో, ఔటర్ రింగ్ రోడ్డులకు సంబంధించి నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయడం లేదని ఆయన ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ కు సహకరించని బిజెపి నాయకులు బీసీల ఓట్లు వేయనిదే పాలకులు అయ్యారని ఆయన సూటిగా ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపిలకు సరైన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. అలాగే దోచుకున్న సంపాదన పంపకాలలో అన్నా చెల్లెలు గొడవలు పడ్డారని ఆయన బిఆర్ఎస్ ను ఉద్దేశించి అన్నారు. కాంగ్రెస్ పార్టీ లో అందరూ కుటుంబ సభ్యులలా పని చేస్తారని దేశంలోనే మేటి రాష్ట్రంగా తెలంగాణ ను తీర్చిదిద్దేందుకు సమిష్టి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్యే రేఖా నాయక్, నారాయణరావు పటేల్, ఆత్రం సక్కు, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇన్చార్జి ఆత్రం సుగుణ, శ్యామ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సిలిండర్ పేలి ఆరుగురికి గాయాలు



**బోథ్,ఆగస్టు 03 (జనంసాక్షి) :** సిలిండర్ పేలి ఆరుగురికి తీవ్ర గాయాలు అయిన ఘటన మండలంలోని పిప్పల్దారి గ్రామంలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలమేరకు గ్రామానికి చెందిన తొడసం బాపురావు ఇంట్లో వంట చేసే క్రమంలో సిలిండర్ నుండి ఆకస్మికంగా గ్యాసు లీకై మంటలు చెలరేగాయి సిలెండర్ ను ఇంట్లో నుండి బయటకు తీసుకొచ్చే క్రమంలో మంటలు పెద్దగా చెల్లరేగడంతో ఇంట్లో ఉన్న ఆరుగురు సభ్యులు తీవ్రంగా గాయపడ్డారు.. వెంటనే బోథ్ పిహెచ్సికి తరలించి చికిత్స అందించారు.. అనంతరం మెరుగైన వైద్యం కోసం రిమ్స్ తరలించినట్లు సమాచారం.

## కాళేశ్వరంలో శ్రావణ మాసం సందడి





**కాళేశ్వరం, ఆగస్టు 03 (జనంసాక్షి) :** భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం లో శ్రావణమాసం ఆదివారం సందర్భంగా భక్తుల సందడి నెలకొంది. ఆదివారం సెలవు రోజు కావడంతో కాళేశ్వరం పుణ్యక్షేత్రాన్ని భక్తులు అధిక సంఖ్యలో దర్శించి తరించారు.





వార్త మెయిన్ 7లో

## నేడు గ్రామశాఖ మహిళా విభాగం అవగాహనా మీటింగ్

**మహదేవపూర్,ఆగస్టు3(జనంసాక్షి):** మండలంలోని అన్ని గ్రామాలమహిళా విభాగము గ్రామ శాఖ అధ్యక్షులు బూత్ కమిటీ మెంబర్స్, మహదేవపూర్ హాజరు కావాలని సోమవారం 10 గంటలకు మహదేవపూర్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్నటువంటి స్టేట్ లెవెల్ అబ్జర్వర్లు , ప్రధాన కార్యదర్శి, మహిళా విభాగము జిల్లా అధ్యక్షులు, సీనియర్ మహిళ నాయకులు, హాజరై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తారు. అన్ని గ్రామాల మహిళా నాయకురాలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల మహిళాకమిటీ అధ్యక్షురాలు బందెల సత్తమ్మ, తమ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఈనెల 5న ధర్నాకు ఉపాధ్యాయులందరు అధిక సంఖ్యలో పాల్గొన్నాలి

**మహదేవపూర్ :ఆగస్టు 3 (జనంసాక్షి):** ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని యుఎస్‌పిసి ఆధ్వర్యంలో ఈనెల 5న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగే ధర్నా కార్యక్రమానికి మహదేవపూర్ మండలంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరూ అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల డిటిఎఫ్అధ్యక్షులు మడక మధు. ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సారంగపాణి తమ ప్రకటనలో పేర్కొన్నా రు.

## అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టుకోవడం చాలా సంతోషకరం

- ఛలో దామెర
- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి చెప్యాల ప్రకాష్



**భీమదేవరపల్లి:ఆగస్టు03(జనంసాక్షి):** నేడు విగ్రహ ఆవిష్కరణ భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవం విజయవంతం చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. భీమదేవరపల్లి మండలం ములుకనూలో అంబేద్కర్ కూడాలి వద్ద ఆదివారం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎల్కతుర్తి మండలం దామెర లో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టడం చాలా సంతోషకరమని అన్నారు.అంబేద్కర్ విగ్రహావిష్కరణకు అంబేద్కర్ వాదులు, మేధావులు,కార్మికులు,కర్షకులు,కుల సంఘాల నాయకులు, ఉద్యోగుల, నిరుద్యోగులు,మహిళలు మహనీయులు ఆశయాలను కొనసాగిం చే విధంగా పార్టీలకు అతీతంగా వచ్చి డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో పాలుపంచుకొని కార్యక్రమంని విజయవంతం చేయాలని కోరారు.తెలంగాణ అంబేద్కర్ సంఘం,రాష్ట్ర మండల,జిల్లా, నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కొరారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవం

- పేద దనిక చూడనిది... మతం బేధం లేనిదే స్నేహం



**మల్హార్, ఆగస్టు 03(జనంసాక్షి):** అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రమైన తాడిచర్ల తో పాటు మల్లారం, వల్లెంకుంట, పెద్దతూండ్ల, చిన్నతూండ్ల. కొయ్యూరు, రుద్రారం. ఎడ్లపల్లి తదితర గ్రామాల్లో పలువురు యువత, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వృద్ధులు కుల, మత. వర్గ బేదాలు లేకుండా అన్ని వర్గాలు ఒక్కటిగా స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చిన్నతనంలో కలిసి మెలిసి ఆట పాటలాడిన మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుని కేక్ కట్ చేసి, స్వీట్లు తినిపించుకున్నారు. ఆగస్టు మొదటి ఆదివారం రోజున ఫ్రెండ్షిప్ రోజు ఎంతో ఆనందంగా గడిపారు. పలువురు దూర ప్రాంతాల మిత్రులను సైతం నేటి సెల్ ఫోన్ యుగంలో మేసేజ్ లతో స్నేహితు లకు శుభాకాంక్షలు తెలుపుతూ అనుబంధాన్ని చాటుకున్నారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- బిజెపి మండల అధ్యక్షుడునరహరిశెట్టి రామకృష్ణ





**శాయంపేట, ఆగస్టు 3 (జనంసాక్షి):** దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ దేశాన్ని అభివృద్ధి బాటలోకి నడిపిస్తూ, సబ్కా సాత్ ,సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ నినాదంతో ముందుకు సాగుతోంది అన్నారు . ఈ క్రమంలో బీజేపీ తెలంగాణలో ఇంటింటికి బీజేపీ ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడు కార్యక్రమాన్ని రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని పత్తిపాక గ్రామం నందు హనుమాన్ దేవాలయం నుండి మరియు మాందారిపేట గ్రామం నందు ప్రారంభించడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి చేరువై కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తెలియజేస్తూనే, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను కూడా బహిర్గతం చేయడం మా కర్తవ్యంగా భావిస్తున్నామని అన్నారు కేంద్రంలో అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు గడిచినప్పటి నుండి ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం అంత్యోదయమే లక్ష్యంగా చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆయన వివరించారు.మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు, ప్రతి రైతుకు 6,000 నేరుగా బ్యాంక్ ఖాతాలో,5 లక్షల వరకు ఉచిత వైద్యం, ప్రజలకు బ్యాంక్ ఖాతాలు, అభివృద్ధి సంక్షేమ పథకాలను ఈ దేశ ప్రజలకు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టారని ,అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చలేదని,2023 ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన 6గ్యారంటీ లను మేనిఫెస్టోలో పెట్టుకొని ప్రచారం చేసినప్పటికీ అధికారంలోకి రావడంతో వాటినిఇప్పటికీ అమలులోకి రాకపోవడం సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఏ ఒక్క హామీని కూడా సరిగా నెరవేర్చకుండా ప్రజలను రోజుకో తీరుగా మభ్యపెడుతూ కాలం వెళ్ళదీస్తుందని రానున్న రోజులలో కచ్చితంగా ప్రజలు బీఆర్ఎస్కు పట్టించిన గతే కాంగ్రెస్కుకు కుడా పట్టిస్తారని ఆయన అన్నారు .కావున రానున్న రోజులలో బిజెపికి ప్రజలు మద్దతు తెలపాలనిబీజేపీతోనే నిజమైన భవిష్యత్తు ఉంటుందని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బీజేపీ చేస్తుందనిఅన్నారు .ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు మండల ఉపాధ్యక్షులు కోమటి రాజశేఖర్, బూత్ అధ్యక్షులు పున్నం సాంబయ్య, కొంగరి సుధాకర్, నిమ్మల రాజకుమార్ ఎర్ర తిరుపతిరెడ్డి, పాల్గొన్నారు

## జనహిత పాద యాత్రకు జన నీరాజనం

**ఖానాపూర్ రూరల్ 3 ఆగష్టు (జనంసాక్షి):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ చేపట్టిన జనహిత పాద యాత్రకు జనం నీరాజనం పట్టారు ఆదివారం ఖానాపూర్ నియోజకవర్గంలోకి పాద యాత్ర బాధనకుర్తి గ్రామంలో అడుగు పెట్టగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్బ ంగా బాధనకుర్తి శివాలయంలో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ,పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్,నిర్మల్ జిల్లా కాంగ్రె స్ పార్టీ అధ్యక్షులు శ్రీహరి రావు ఘన స్వాగతం పలికారు. గుస్సాడీ నృత్యలతో స్వాగతం పలికి సుర్జాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ను ఆవిష్కరించారు. బారి గజ మాలతో స్వాగతం పలికారు .సుర్జాపూర్ నుండి మొదలై మస్కాపూర్ మీదుగా ఖానాపూర్ వరకు సుమారు పధి కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగింది.ఈ పాదయాత్ర లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధోనికేని దయనంద్,మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం,వైస్ చైర్మన్ కావలి సంతోష్,తోట సత్యం,పాల్గొన్నారు.

## బందోబస్తుపై దిశ నిర్దేశం



**ఖానాపూర్ ఆగస్టు 03 (జనంసాక్షి):** ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ పాదయాత్రను పురస్కరించుకొని బందోబస్తు పై పోలీసులకు జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల దిషా నిర్దేశం చేశారు. ఆదివారం పట్టణంలోని ఏఎంకే ఫంక్షన్ ప్లాజాలో పోలీస్ సిబ్బందితో ఆమె మాట్లాడారు. రూట్ మ్యాప్ ముందస్తుగా ప్రణాళిక చేసుకొని ట్రాఫిక్ నియంత్రణ, పాదయాత్ర కొనసాగింపు పై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీలు అవినాష్ కుమార్, ఉపేంద్ర రెడ్డి లు ఉన్నారు.

## మల్లేశంకు పలువురి అభినందనలు



**బచ్చన్నపేట ఆగస్టు 3 (జనంసాక్షి):** రాష్ట్రస్థాయి తెలంగాణ ట్రాన్స్కో ఐఎన్ టి యు సి 327 రాష్ట్రస్థాయి నాయకుల ఎంపికలో బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన పాతకోటి మల్లేశం ఎంపికైనందున సామాజిక సేవకులు కోడూరు శివకుమార్‌గౌడ్ మల్లేశంకు అభినందనలు తెలిపారు. అనంతరం శివకుమార్ మాట్లాడుతూ అంచలంచలుగా ఎదుగుతూపై అధికారుల ఆధారాభిమానాలు పొందుతూ వైస్ ప్రెసిడెంట్‌గా ఎంపిక కావడం కొన్నే గ్రామానికి ఆదర్శం అని అన్నారు.

## డైవర్షన్ పాలిటిక్స్ మానుకోవాలి

- ఏబీవీపీ డిమాండ్




**ఖానాపూర్ ఆగస్టు 03 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ మానుకొని ప్రజా పాలనపై దృష్టి సారించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు డిమాండ్ చేశారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలోని వాసవి మాత ఆలయ ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ జనహిత పేరుతో పాదయాత్ర చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. విద్యార్థులకు బాకీ పడ్డ 8500 కోట్ల రూపాయలను విడుదల చేయడం మానేసి చనిపోయిన విద్యార్థుల కుటుంబాలను సైతం ఆదుకున్న దాఖలాలు కానరావడం లేదన్నారు. పౌష్టికాహార లోపంతో ఆహారం వికటించి ఆశ్రమాలలో చనిపోయిన విద్యార్థుల విషయంలో ఎలాంటి స్పందన లేని ప్రభుత్వానికి ఈ పాదయాత్ర లు ఎందుకు అని ప్రశ్నించారు. విద్యా వ్యవస్థ పై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులను ఆదుకోవాలని లేని పక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఆయన తో పాటు ఏబీవీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ మారపాక రవి



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 03 (జనంసాక్షి):** జఫర్గడ్ మండలంలోని కోనాయిచలం గ్రామంలో మాజీ ఎంపీటీసీ రడపాక ఇందిరయ్య తల్లి రడపాక యాకమ్మ ఇటీవల మృతి చెందడం జరిగింది. విష యం తెలుసుకున్న జనగామ జడ్పీ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ మారపాక రవి, మాజీ జెడ్పిటిసి గుర్రం యాదగిరి, జనగామ జిల్లా దళిత నాయకుడు కొంగరి కుమార్ ఆదివారం గ్రామానికి చేరుకుని మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

# విద్యా భారతి హైస్కూల్ పూర్వ విద్యార్థుల రజతోత్సవ సంబరాలు

**భీమదేవరపల్లి:ఆగస్టు03(జనంసాక్షి):** మండలంలోని ముల్కనూర్ విద్యా భారతి హై స్కూల్‌లో 25 సంవత్సరాల క్రితం (2000-2001 ) విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు తమ పాఠశాల రజతోత్సవ వేడుకలను స్నేహితుల దినోత్సవ సందర్భంగా ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం భావోద్వేగాల పరంపరగా సాగింది. సుమారు 50 మందికి పైగా పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఉదయం 10 గంటల నుంచి పూర్వ విద్యార్థులు ఒకరినొకరు పేరుతో పిలుచుకుంటూ, పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆలింగనం చేసుకున్నారు. పాత స్నేహితులను ఇన్నేళ్ల తర్వాత కలుసుకోవడం, వారి బాల్యం ఆనాటి అనుభవాలను పంచుకోవడం అద్భుతమైన అనుభూతిని కలిగించిందని పలువురు విద్యార్థులు పేర్కొన్నారు. తాము చదువుకున్న రోజులనాటి ఉపాధ్యాయులను సత్కరించుకోవడం ఈ వేడుకలకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పలువురు విద్యార్థులు మాట్లాడుతూ, పాఠశాల తమకు కేవలం విద్యను మాత్రమే కాకుండా, క్రమశిక్షణ, నైతిక విలువలను కూడా నేర్పిందని గుర్తు చేసుకున్నా రు. ఈ రోజు తాము ఉన్నత స్థానాల్లో ఉండటానికి తమ గురువుల బోధనలే కారణమని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ ప్రిన్సిపాల్



బేరే యాదగిరి మాట్లాడుతూ, తమ విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకున్నందుకు గర్వంగా ఉందని, ఇలాంటి పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు. సాయంత్రం అందరూ కలిసి భోజనం చేసి, ఫోటోలు తీసుకున్నారు. ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, ఈ జ్ఞాపకాలను ఎప్పటికీ మర్చిపోలేమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లం నరసయ్య, శ్రీనివాస్ రెడ్డి, దస్తరి ఉమా మహేశ్వర్, చెప్యాల గోపాల్ రెడ్డి, కాశిరెడ్డి ఆదిరెడ్డి, చంద్రయ్య, శ్రీలత, విజ య నిర్మల, పున్నం రవీందర్, చిదురాల పాపయ్య, గుడికందుల విజయ్ పాల్గొన్నారు.

# కామ్రేడ్ తెలబోయిన లక్ష్మయ్య మరణం పార్టీకి తీరని లోటు





**మహబూబాబాద్ బ్యూరో, ఆగస్టు 03(జనంసాక్షి):** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కమిటీ సభ్యుడు పట్టణ కమిటీ కార్యదర్శి తెలబోయిన లక్ష్మయ్య మరణం విప్లవోద్యమానికి తీరని లోటు వారి మృతి పట్ల వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తున్నామని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మండల వెంకన్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య లు ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబాబాద్ పట్టణంలోని ఎస్ ఎస్ వి ఎల్ ఫంక్షన్ హాల్ లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కామ్రేడ్ హలవత్ లింగన్న అధ్యక్షతన కామ్రేడ్ తెలబోయిన లక్ష్మయ్య సంతాప సభను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ మండల వెంకన్న, గౌని ఐలయ్యలు మాట్లాడుతూ కామ్రేడ్ లక్ష్మయ్య విద్యార్థి దశలో పిడిఎస్‌యు ఉద్యమంలో క్రియాశీలక మైనటువంటి పాత్రను పోషించాడనీ, తను విప్లవోద్యమానికి కేంద్రమైన బయ్యారం మండలం కారుకొండ గ్రామంలో జన్మించారు. ఆ ప్రాంతంలో చిన్నతనం నుండే పార్టీలో క్రియాశీలకమైనటువంటి పాత్రను పోషిస్తూ అనేక దాడులను ఎదుర్కొన్నాడు. కామ్రేడ్ లక్ష్మి అను హతమార్చాలని చేపూరి రవి ముట తీవ్రమైన ప్రయత్నాలు చేసినప్పటికీ వాటన్నిటిని తట్టుకొని దృఢంగా పార్టీ వైపు నిలబడ్డాడు. 2002 లో మహబూబాబాద్ పట్టణంలో నివాసం ఏర్పాటు చేసుకున్నాడు. నాటి నుండి నేటి వరకు మహబూబాబాద్ పట్టణంలో ప్రజా ఉద్యమంలో, కార్మిక ఉద్యమంలో, పేదల ఇండ్ల స్థలాల కోసం కాలనీలా నిర్మాణం కోసం ,తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించాడు. మహబూబాబాద్ పట్టణంలో పార్టీ విస్తీర్ణ కోసం ముఖ్యపాత్రను పోషించాడన్నారు. ఈ ప్రాంతంలో కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు సుపరిచితుడు గా ఉంటూ ప్రజల దైనందిన సమస్యలలో పరిష్కారంలో భాగస్వామిగా మారాడనీ, తాను లేని లోటును తీర్చలేనిది లేనిది కామ్రేడ్ లక్ష్మయ్య మరణం ప్రతి కార్యకర్తను కలిచివేసిందన్నారు. తన ఆశయాన్ని కొనసాగించడానికి ప్రతి ఒక్క కార్యకర్త బాధ్యతగా పని చేయవల సిన అవసరం ఎంతైనా ఉందని అదే ఆయన కిచ్చే నిజమైన నివాలన్నీ వారు పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సాదుల శ్రీనివాస్ సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ నల్ల సుధాకర్ రెడ్డి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి రవిలు మాట్లాడుతూ కామ్రేడ్ లక్ష్మయ్య మృదు స్వభావి ఆయన మరణం తన కుటుంబానికే కాక పేద ప్రజలకు తీరని లోటని నేడు దేశంలో మతోన్మాద శక్తులు కొనసాగిస్తున్న ప్రజావ్యతిరేక ఉద్యమంలో తను లేని లోటు తీర్చ లేనిదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సభలో అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బండారి ఐలయ్య, భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పర్వత కోటేష్, శివారపు శ్రీధర్, బిఎస్పి జిల్లా అధ్యక్షులు దార్ల శివరాజ్, ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి చమ్మయ్య, భగత్ సింగ్ స్టడీ సర్కిల్ బాధ్యులు గోవర్ధన్, టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ శ్రీశైలం ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గూగులోత్ సక్రు, మైల యాకయ్య,అఖిల భారత రైతు సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గుజ్జు దేవేందర్, పి వై ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సామ పాపయ్య, బట్టు చైతన్య, ఎండి జబ్బర్, ఎస్ కే బాబు, తిరుపతమ్మ, ఉకే పద్మ, గుజ్జు కృష్ణవేణి, సామ రజిత, తెలబోయిన కృష్ణ, దొడ్డ రాజు, చేపూరి సురేష్ పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులు భయ ఆందోళనలకు గురవుతున్నారు

**భూపాలపల్లి, ఆగస్ట్ 3 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటియుసి కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. గత కొంతకాలంగా సింగరేణి కార్మికులను భయఆందోళనలకుగురిచేస్తున్న సింగరేణి విజిలెన్స్ అధికారులు 2018 నుండి ఇన్వాల్యుడేషన్ ద్వారా ప్రతి బోర్డులో దాదాపుగా 85 శాతం మంది కార్మికులు ఇన్వాలిడ్ అవుతున్నారు. గత కొన్ని నెలలుగా సింగరేణిలో విజిలెన్స్,పోలీసుల సోదాలు ఎప్పుడూ లేనివిధంగా జరుగుతున్నాయి. సింగరేణి కార్మికులు వివిధ ఆరోగ్య కారణాలతో ఇన్వాల్యుడికి




దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇదే సందర్భంగా సింగరేణిలో నిరుద్యోగం పెరుగుతు ఆదని అప్పటి ప్రభుత్వాలు కారుణ్య నియామకాల కింద సింగరేణి కార్మికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సదుద్దేశంతో కారుణ్య నియామకా లను తీసుకు రావడం జరిగింది. 2024 ఆగస్టు నెలలో జరిగిన మెడికల్ బోర్డులో 52 మంది కార్మికులు హాజరు కాగా కేవలం 5 మంది మాత్ర మే మెడికల్ అన్ఫిట్ అయ్యారు,30 మంది ఫిట్ ఫర్ సేమ్ జాబ్ ,17 మందిని సర్ఫేస్ ఉద్యోగంలో కొనసాగాలని బోర్డులో నిర్ణయం తీసుకున్నారు. ఈ 47 మంది కార్మికులకు అన్యాయం జరిగిందని వీరీ పక్షాన ఏఐటియూసి పోరాడుతుందని అన్నారు. గత కొన్ని నెల ల నుండి ఉద్యోగం చేయకుండా అన్ని విధాల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , వీరిని వెంటనే బేషరతుగా అన్ఫిట్ చేసి కార్మికులను న్యాయం చేయాలని కోరారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి,ఆగస్టు 3(జనంసాక్షి):** మండలంలోని పలు తండాలలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పలు బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బీఆర్ఎస్ జిల్లా పార్టీ నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. తండా బాట కార్యక్రమంలో జయరాం తండా,ఎర్రకుంట తండా,జింకురాం తండా, వాంకుడోత్ తండ,బురహాన్ పల్లి,బోజ్యా తండా,తెట్టె కుంట తండా,ఏకే తండా, సుర్యాతండాలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు పేద ప్రజలను ఆదుకునేందుకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి,మాజీ జెడ్పిటిసి రంగు కుమార్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,పార్టీ నాయకులు ఎలమంచి శ్రీనివాసరెడ్డి,కర్ర రవీందర్ రెడ్డి,వేణు గోపాల్ రెడ్డి,లేతాకుల మధుకర్ రెడ్డి,గారె నర్సయ్య,గాదే రవిందర్ రెడ్డి,గజ వెల్లి ప్రసాద్,చందు రామ్,ఎండీ.యూసుఫ్,సాయి గౌడ్,సంకినేని ఎల్ల స్వామి,ఉబ్బని సింహాద్రి,ఆయా గ్రామాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన కృష్ణమాచార్యులు



**రాయపర్తి,ఆగస్టు 3(జనంసాక్షి):** మండలంలోని జయరాంతండా గ్రామానికి చెందిన లౌద్య బద్రు కుమారుడు వెంకన్న ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ మండల సీనీయర్ నాయకులు కృష్ణమాచార్యులు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తోట సుదర్శన్,జక్కుల సారంగం,గజ్జి వెంకటయ్య,గజ్జి చిన్న వెంకన్న,గ్రామ పార్టీ అధ్యక్షులు లౌడ్యా అనిల్,లౌడ్యా శ్రీనివాస్,లౌడ్యా జేతురాం పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**గణపురం, ఆగస్టు03(జనంసాక్షి):** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఒక వరమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ఆదివారం గణపురం రైతు వేదికలలో సీఎంఆర్ఎఫ్ నిధుల కింద మండలానికి మంజూరైన 25 మందికి ఆర్థిక సహాయం9,17,000 విలువ గల చెక్కులనులబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పథకం పేద ప్రజలకు ఒక వరంగా మారిందని అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు ఇది ఎంతో ఉపశమనం కలిగిస్తోందని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్యుడి పక్షాన నిలుస్తోంది. మానవతా దృష్టితో ఈ సహాయ నిధులను వేగంగా మంజూరు చేస్తున్న ప్రభుత్వం పట్ల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతు న్నారుఅనిఅయన అన్నారు. అలాగే,వైద్యంలో ఉన్నత చికిత్స అవసరమైన వారికి అవసరమైన సహాయాన్ని అందించేందుకు తాము నిరంతరం కృషి చేస్తున్నామని, మరిన్ని లబ్ధిదారులు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకుని ఉపయో గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్, గణపురం పిఏసిఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్, మార్కె ట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ గణపురం మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## లంబాడి హక్కుల పోరాట సమితి

• జిల్లా ఉపాధ్యక్షుడిగా అక్కిరం నాయక్



**మల్హర్, ఆగస్టు 03(జనంసాక్షి):** లంబాడి హక్కుల పోరాట సమితి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షునిగా హాట్కార్ అక్కిరామ్ నాయక్, అజ్మీర సమయ నాయక్ ను మల్హర్ రావు మండల అధ్యక్షునిగా ఆదివారం నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ అందించారు. మలహర్ మండలంలోని ఆడువాలపల్లి గ్రామానికి చెందిన అక్కిరామ్ కొన్ని సంవత్సరాలుగా లంబాడి హక్కుల పోరాట సమితి ఉద్యమంలో జాతి కోసం నిరంతరం కృషి చేస్తూ ఎన్నో పోరాటాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కిరామ్ నాయక్ మాట్లాడుతూ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్‌కు, జిల్లా అధ్యక్షులు ముకులోత్ శ్రీనివాస్ జాతీయ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## స్నేహితుల దినోత్సవ సంబరాలు..



**పెద్దవంగర ఆగష్టు 03(జనంసాక్షి):** స్నేహితుల దినోత్సవ సంబరాలు స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలో సాయి గార్డెన్లో స్థానిక లైన్స్ క్లబ్ అధ్యక్షుడు తంగళ్ళపల్లి మల్లికార్జున చారి ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవ వేడుకలు నిర్వహిం చారు. అధ్యక్షుడు మల్లికార్జున చారి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా మల్లికార్జున చారి మాట్లాడుతూ. మనిషి జీవితంలో కష్టం వచ్చినా సంతోషం వచ్చినా స్వార్థం లేకుండా నిస్వార్థంగా పాలుపంచుకునే వ్యక్తి స్నేహితుడు. స్నేహితులని చివరి వరకు స్నేహం చేసిన జీవితం స్వార్థకత ఉంటుందని ఎన్ని కష్టాలు వచ్చినా ఎన్ని వడిదొడుకులు వచ్చినా స్నేహాన్ని మరువకూడదని అందు కు శ్రీకృష్ణుడు కుచేలుడు స్నేహం మనకెంతో ఉదాహరణ అని తెలిపారు లైన్స్ క్లబ్ సభ్యులు కూడా ఐక్యమత్యం తోటి స్నేహం అనే పేరుతో సేవా కార్యక్ర మాలతో ఒకరి కష్టంలో పాలుపంచుకోవడం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చార్టెడ్ ప్రెసిడె ంట్ ఏదునూరి శ్రీనివాస్ లయన్స్ కోశాధికారి ఎడవల్లి మధుసూదన్ రెడ్డి ముత్తినేని శ్రీనివాస్ అనపురం రవి జలగం సతీష్ గూడా వెంకటేశ్వర్లు, మర్రిగాడుదుల శ్రీనివాస్ పాత్రికేయులు రామ్మూర్తి రాయారపు పాల్గొన్నారు.

## పర్వతాల శివాలయాన్ని దర్శించుకున్న అగర్వాల్ సమాజ్ సభ్యులు



**పర్వతగిరి అరెస్టు 03 (జనంసాక్షి):** పర్వతగిరి మండలంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించుకున్న పర్వతాల శివాలయాన్ని వరంగల్ హనుమకొండ సంబంధించిన అగర్వాల్ సమాజ్ సభ్యులు దర్శనం చేసుకున్నారు. శ్రావణమాసం సందర్భంగా శివాలయాన్ని దర్శించడం శ్రేష్టమని సభ్యులు అన్నారు. శివాలయంలో ప్రత్యేక అర్చనలు అభిషేకం పూజలు నిర్వహించుకున్నారు. రిజర్వాయర్ పరిసర ప్రాంతాలను సందర్శించి ఆకర్షితులైనారు. సుమారు 250 కుటుంబాలు పిల్లల సమేతంగా ప్రకృతి వనంలో ఆటపాటలతో కాలక్షేపం చేశారు ఆ తదుపరి గాయత్రి గార్డెన్లో వనభోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా కొలను వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకుని ముక్తులైనారు. ఈ కార్యక్రమంలో వరంగల్ అగర్వాల్ సమాజ్ సభ్యులు సునీల్ అగర్వాల్ ద్వారక అగర్వాల్ నవీన్ దాగా వినోద్ గోయల్ అభిషేక్ అగర్వాల్ ప్రేమగర్వాల్ సరోజ్ కోయల్ కుసుమగర్వాల్ కాంచన అగర్వాల్ పాల్గొన్నారు.

## ఫ్రెండ్షిప్‌డే రోజే తీవ్ర విషాదం...యువకుడు మృతి

• స్నేహితులతో వాగులో ఈతకు వెళ్లి అభిషేక్ మృతి




**మంగపేట ఆగస్టు 03(జనంసాక్షి):** ఫ్రెండ్షిప్ డే సందర్భంగా తోటి మిత్రులతో కలిసి సరదాగా ఈతకు వెళ్ళగా వాగులో పడి యువకుడు బూర్గుల అభిషేక్ (23) మృతి చెందిన ఘటన ఆదివారం మండలంలోని బుచ్చంపేట గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బుచ్చంపేట గ్రామానికి చెందిన బూర్గుల యేసు(రమేష్), మణెమ్మ దంపతుల కుమారుడు అభిషేక్ ఆదివారం తన స్నేహితులతో కలిసి గ్రామానికి శివారులో ఉన్న గౌరారం వాగు గుండ్లరాళ్ల సమీపంలో తన 6 స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లడం జరిగిందని వారు తెలిపారు. ఈ క్రమంలో గౌరారం వాగులోని గుండ్లరాళ్ల గుంటల్లోని లోతైన ప్రాంతంలో నీటిలోకి వెళ్లడంతో పూర్తిగా నీటమునిగి అభిషేక్ కనిపించకపోవడంతో తోటి మిత్రులు ఆందోళన చెంది ఆ ప్రాంతం మొత్తం వెతికారు. అయినప్పటికీ జాడ లేకపోవడంతో వెంటనే కుటుంబ సభ్యులకు, గ్రామస్తులకు సమాచారాన్ని తెలపడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న తల్లిదండ్రులు, గ్రామస్తులు నీటిలో పడిన ప్రదేశంలో వెతకగా అప్పటికే మృతి చెందిన అభిషేక్ మృతదే హాన్ని బయటికి తీశారు. అభిషేక్ మృతదేహంపై పడి తల్లిదండ్రులు బోరున విలపించారు. చేతికి అందిన కొడుకు ఒక్కసారిగా మృతి చెంది కనిపించడంతో కుటుంబ సభ్యులు, బంధువులు,గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు.

## భక్తులతో కోలాహలంగా మారిన మల్లూరు క్షేత్రం



**మంగపేట, ఆగస్ట్ 03 (జనంసాక్షి):** ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల కొండలపై స్వయంభుగా వెలసిన ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి సమేత లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంకు భక్తులు ఆదివారం అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కోలాహలంగా మారింది. స్వామివారిని దర్శించుకోవడం కొరకు వివిధ రాష్ట్రాలలోని సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి భారీ సంఖ్యలో వచ్చారు. ముందుగా చింతామణి జలధారల వద్ద పుణ్య స్నానాలు ఆచరించి జలాంజనేయస్వామిని, పంచముఖాంజనేయ స్వామిని, రమ సత్యనారాయణ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం కొండపై స్వయం భుగా వెలసి విరాజిల్లుతున్న లక్ష్మీనరసింహస్వామిని పక్కనే కొలువుదీరిన ఆదిల క్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి మూలవిరాటకు ప్రదానార్చకుడు ముక్కామల రాజశేఖరశర్మ, ఆల య అర్చకులు పవన్ కుమారాచార్యులు, ఏడునూతన ఈశ్వరచంద్ రామా నుజ న్ శర్మ, ముక్కామల వెంకటనారాయణ శర్మ, అనిపెద్ది రాజీవ్ నాగశర్మ లు తిలా తైలాబిషేకాలు చేసి నూతన పట్టు వస్త్రాలు గజమాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దైవ దర్శనాలు గావించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లను ఈవో శ్రవణం సత్యనారాయణ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సీతారాములు, లక్ష్మీనా రాయణ, శేషు, అజయ్, గణేష్, నవీన్, నాగార్జున్, మహేష్, పాల్గొన్నారు.

## గీతాంజలి చైర్మన్‌కు సిటిజన్ ఫోరం సన్మానం



**నర్సంపేట ఆగస్టు 3 (జనంసాక్షి):** నర్సంపేట పట్టణం లోని గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేముల పల్లి సుబ్బారావు ను నర్సంపేట సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. పాఠశాలలో చదువుతున్న తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలకు ఉచితంగా విద్య అందిస్తు, ఖానాపురం, నర్స ంపేట పట్టణం లో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు స్టడీ మెటీ రియల్ అందించి పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నందుకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం గౌరవ డాక్టరేట్ ను సుబ్బారావు కు అందజేశారు. కాగా నర్సంపేట సిటిజన్ ఫోరం కన్వీనర్ పెండె భాస్కర్, కో కన్వీనర్ మోతె ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ వేముల పల్లి సుబ్బారావు ను శాలువాతో సన్మానించి బొకె అందజేశారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల డైరెక్టర్ వేముల పల్లి జయశ్రీ, సిటిజన్ ఫోరం చీఫ్ అడ్వైజర్, ప్రముఖ న్యాయవాది కోడెం శ్రీదర్ పాల్గొన్నారు.

## నేడే బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు

### కాళేశ్వరం కన్నేపల్లి పంప్ హౌస్ సందర్శన

**మహాదేవపూర్:ఆగస్టు 3 (జనంసాక్షి):** బిఆర్ఎస్ పార్టీ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్. ఆధ్వర్యంలో నిర్వహించే కాళేశ్వరం ప్రాజెక్టులోని కన్నెపల్లి పంప్ హౌస్ ను సోమవారం రోజు నా సందర్శించడానికి మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ .గంగుల కమలాకర్. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి. కల్వకుంట్ల సంజయ్ మాజీ ఎమ్మెల్యేలు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కోరు కంటి చందర్ దాసరి మనోహర్ రెడ్డి. రసమయిబాలకృష్ణ. ఒడితల సతీష్ బాబు. పాల్గొంటారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు. మండల యూత్ అధ్యక్షులు ఎండి హలీంఖాన్. తమ ప్రకటనలో తెలిపారు.

## రామకృష్ణాపూర్ టీ గ్రామంలో మహాసంపార్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించిన

• మండల బిజెపి నాయకులు

**టేకుమట్ల ఆగస్టు 03(జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమాట్ల మండలం రామకృష్ణాపూర్ (టీ)గ్రామంలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను ప్రజలకు వివరిస్తూ మహా సంపార్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలోటేకుమట్ల మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజు గౌడ్ మండల ప్రధాన కార్యదర్శులు బండారి సమ్మయ్య ,గాజుల అజయ్ ,మండల ఉపాధ్యక్షులు సంద ప్రభాకర్ . రాజేందర్ రెడ్డి, బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు కూర సురేందర్ రెడ్డి ప్రశాంత్ రాజేందర్ రెడ్డి బూతు అధ్యక్షులు మండల నాయకులు వివిధ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం

• ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**చిట్యాల ఆగస్టు 3 (జనంసాక్షి):** సీఎం సహాయ నిధి పేదలకు వరమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని చిట్యాల, టేకుమట్ల,మొగుళ్లపల్లి మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుంది. సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని, ఆపదలో సీఎం సహాయ నిధి ఆపద్బాందవునిలా ఆదుకుంటుందని అన్నారు. ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఈ ఫండ్ ఆసరాగా నిలుస్తుందని, బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగపరచుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అసత్యమైన ఆరోపణలు చేస్తున్నరని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖిరాల మధువంశీ కృష్ణ,దొడ్డి కిష్టయ్య, చిలుకల రాజకొమురు. బుర్ర శ్రీనివాస్ గౌడ్, గడ్డం కొమురయ్య,దొబ్బేట అనిల్ కుమార్, గంగాధర్ రవీందర్,అల్ల కొండ కుమార్, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు ఇక్కడ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఎక్కడ

• చిన్న రామచర్ల కాంగ్రెస్ నాయకులు



**బచ్చన్నపేట ఆగస్టు 3 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాడని ఇందిరమ్మ ఇల్లు ఇక్కడ. మరి బిఆర్ఎస్ పార్టీ చెప్పిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎక్కడ అని మండలంలోని చిన్నరామచర్ల గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మ కరుణాకర్ రెడ్డి. మాజీ సర్పంచ్ పిన్నింటి కావ్య బాపిరెడ్డి. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ అధ్యక్షులు కళ్లెం రమేష్.అన్నారు. ఆదివారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు బండ ఉమా మహేష్ ఇల్లుకు భూమి పూజ చేసి ముగ్గు పోశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన గత అప్పుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ అని ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి డైనమిక్ లీడర్ ఏనుముల రేవంత్ రెడ్డి కే ఆ ఘనత దక్కుతుందని అన్నారు. కాసాల కరుణాకర్. నూనె ముంతల బాబు. యావళ్ల అంజి ఉన్నారు

# బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్నేహితుల దినోత్సవం

- స్నేహానికి అంతరాలు ఉండవు
- ముఖ్య అతిథి కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ రామచంద్రం
- సమాజ సేవకులకు అవార్డుల ప్రదానం
- బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ పులి దేవేందర్ ముదిరాజ్




**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 3(జనంసాక్షి):** అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవ చేసిన వారికి అవార్డుల ప్రధానోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.గోపాలపూర్‌లోని వెలాసిటీ జూనియర్ కాలేజీలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేయూ రిజిస్టర్ రామచంద్రం పాల్గొన్నారు. అనంతరం బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ రామచంద్రం వివిధ రంగాల్లో సేవ చేసి బెస్ట్ ఫ్రెండ్ ఫౌండేషన్ అవార్డు పొందినవారికి అవార్డులు ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్థిక సామాజిక అంతరాలు లేనిది స్నేహం అని.. చిన్నతనం లో తన చదువుకునే రోజుల్లో సైతం స్నేహితుల ఆర్థిక సాయంతోనే ఉన్నత విద్య ప్రవేశం పొందినట్లుగా గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ చేసిన కార్యక్రమాలు బాగున్నాయని కొనియాడారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ స్నేహం అంటేనే పరస్పర సహకారమని.. పరోపకారం ఉద్దేశంతోనే బెస్ట్ ఫ్రెండ్ ఫౌండేషన్ స్థాపించినట్లుగా చెప్పారు. కొంతమందితో ప్రారంభమైన బెస్ట్ ఫ్రెండ్ ఫౌండేషన్ వేలాదిగా విస్తరించడం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవార్డులు ప్రధానోత్సవం చేసే స్థాయికి ఎదగడం సంతోషంగా ఉందని అన్నారు. వెలాసిటీ కళాశాల చైర్మన్ కొండల్ రెడ్డి, సమాజ సేవకులు కొండ్రెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ.. సేవ చేయాలనే ఉద్దేశంతో బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ స్థాపించడం అభినందనీయమని అన్నారు. ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు చేయాలని అన్నారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దేవేందర్ ని అభినందించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సమాజ సేవ చేసినవారికి బెస్ట్ ఫ్రెండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఫౌండర్స్ పంతంగి భాస్కర్, వెలాసిటీ కరస్పాండెంట్ పొన్నం రాజు, బోనాల రమేష్,వి మధు, తాళ్ళ రవీందర్,పులి రంజిత్ గౌడ్, రాచమల్ల రాజేందర్ ,గోళ్ల నరేందర్, లోకుల రఘుపతిలతో పాటు, అవార్డ్ గ్రహీతలు ఏం పద్మ,టి. రజనీ,నళిని ప్రియ,వెలంగిని,సోమ నరసయ్య,శ్రీధర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి,పులిపాక హరికృష్ణ, రాజు,అచ్చునూరి కిషన్ దుండిగల్ యాదగిరి, బోడ రంజిత్, ప్రభాకర్, గోనెల విజయేందర్, రాజకుమార్, నటరాజ్, నరేష్, వినోద్, రవి, చరణ్, రవికుమార్, సతీష్, మహమ్మద్ రజాక్‌లిలతో బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను

## సన్మానించిన కాళేశ్వరం గౌడ సంఘం



**కాళేశ్వరం , ఆగస్టు 03 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నూతనంగా నియామితులైన కోట రాజబాబు ను ఆయన స్వగృహంలో కాళేశ్వరం గౌడ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు కొండ్ర శ్రీనివాస్ గౌడ్, పొన్నం లింగయ్య గౌడ్, గంట వెంకటస్వామి గౌడ్, బైరి రాజబాబు గౌడ్ దూది వెంకటస్వామి గౌడ్, కొరకొప్పుల సదాశివ్ గౌడ్ పాల్గొన్నారు.

## నేడు, రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**చెన్నారావుపేట, ఆగస్టు 3 (జనంసాక్షి):** నేడు సోమవారం, రేపు మంగళవారం రెండు రోజులపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని నర్సంపేట విద్యుత్ ఆపరేషన్ డిఈ తిరుపతి, చెన్నారావుపేట విద్యుత్ ఏఈ జోగా నందులు ఆదివారం తెలిపారు. పాపయ్యపేట గ్రామంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ లో లింగగిరి ఫీడర్ 33 కెవి విద్యుత్ పునరుద్ధరణ పనుల దృష్ట్యా సోమ, మంగళ వారాలు రెండు రోజులపాటు మధ్యాహ్నం 1 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. పాపయ్య పేట సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలోని వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని వారు కోరారు.

## పోలీస్ డ్యూటీ మీట్‌లో రజత పథకాన్ని అందుకున్న సీఐ రంజిత్ రావు



**శాయంపేట, ఆగస్టు 3 (జనంసాక్షి):** పరకాల సర్కిల్ సీఐ రంజిత్ రావు వరంగల్ లో జరిగిన 2వ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో హార్డ్ లైనర్ ట్రోఫీ మరియు రజత పతకాన్ని గెలుచుకున్నాను అని తెలిపారు.ఈ బహుమతి ప్రధానోత్సవం డిజిపి జితేందర్ డిజిపి సౌమ్య మిశ్రా , ఐజిపి చంద్ర శేఖర్ రెడ్డి , వరంగల్ సిపి ఐపిఎస్ సన్‌ప్రీత్ డిసిపి అంకిత్ నుండి ట్రోఫీని అందుకున్నాను అని తెలిపారు.

## ఉచిత మహిళ ఆరోగ్య శిబిరం



**నస్పూర్(జనంసాక్షి):** నస్పూర్ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వికాస తరంగణి నస్పూర్ శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత మహిళ ఆరోగ్య శిబిరం ఆదివారం నిర్వహించడం జరిగింది.శిబిరంలో గర్భకోశ,రొమ్ము క్యాన్సర్,కంటి సంబంధించిన పరీక్షలు నిర్వహించడం జరిగింది.అవసరమైన వారికి మందుల పంపిణీ కూడా ఉచితంగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వికాస తరంగణి ఉమ్మడి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు,హనుమంతరావు,ఉమా,నస్పూర్ వికాస తరంగిణి అధ్యక్షులు టి.భాస్కరరావు,కార్యదర్శి పి.భాగ్యలక్ష్మి,ఆరోగ్య వికాస్ కోఆర్డినేటర్ ఎం.వనజ,వికాస తరంగణి కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

## బిజెపి మహాసంపర్క్ అభియాన్



**ఖానాపూర్ ఆగస్టు 03 (జనంసాక్షి):** బిజెపి రాష్ట్ర శాఖ ఆదేశాలతో జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ పిలుపు మేరకు నియోజకవర్గ కేంద్రంలో ఇంటింటా బిజెపి కరపత్రాలను పంచారు. ఆదివారం బిజెపి మహాసంపర్క్ సందర్భంగా అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బూత్‌ల వారిగా ఇంటింటా మోడీ ప్రభుత్వ సుపరిపాలన కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పోల్సాని అనిల్ రావు, మదిరె శ్రీనివాస్, దానిపెల్లి సుధాకర్, ఎనగందుల నారాయణ, బిర్కుల రాజేంధర్, రంజిత్, వడ్లకొండ భూమన్న, రాగం గణేష్ , బత్తుల నారాయణ, ముక్కెర రాజేశ్వర్ గౌడ్, ద్యావతి గోవర్ధన్, ఉన్నారు.

## ప్రజల భావాలు గెలిచిన వ్యక్తి పంతకాని



**కాటారం జూలై 3 (జనంసాక్షి):** ఏదో ప్రోగ్రాం చేస్తూ రాణిస్తున్న పంతకాని సమ్మయ్య కాటారం మండలం ఎంపీపీగా పనిచేసిన పంతకాని వివిధ ప్రోగ్రాం చేస్తూ ప్రజల్లో రాణిస్తూ ప్రజల కొరకే తన జీవితంగా భావిస్తూ ఎన్నో ప్రోగ్రాం చేస్తూ రాణిస్తున్నాడు తన రాజకీయపరంగా వాగ్దాటి ప్రజల మనోభావాలు గెలిచిన వ్యక్తి ప్రతి పని సహాయ సహకారాలు అందిస్తూ రాజకీయంగా ఎదుగుతున్నాడు. నిత్య జీవితం లో కాంగ్రెస్ పార్టీ పరంగా అధికారుల మంచితనాన్ని పొందుతూ ప్రజల అభిప్రాయాలు తీసుకుంటూ తన జీవితాన్ని కొనసాగిస్తూ మార్కెట్ కమిటీ పదవి పొందారు.వారి కుటుంబాన్ని ప్రజలు కూడా అదరిస్తున్నారు.రాజకీయ జీవితంలో ప్రజల వెంట ఉండే వ్యక్తికి పదవులు వస్తాయి. జీవితాన్ని రాజకీయమే నా నా జీవితం పోరాడుతూ గెలిచిన వ్యక్తి అందుకే అధిష్టానం గమనించి పదవి ఇచ్చారు. రాబోయే కాలంలో ఎన్నో పదవులు వస్తాయని ప్రజలు కోరుకుంటున్నారు. యువకుడు రాజకీయంలో ప్రవేశించి ప్రజల కొరకే పోరాడు తున్న వ్యక్తికి ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**పర్వతగిరి, ఆగస్టు 3 (జనంసాక్షి):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం మృతుని భార్య పెరుమాండ్ల సావిత్రి, భర్త యాకాంతం, 45 సంవత్సరాలు, గౌడ్ ఏనుగల్ తన భర్త/ మృతుడు పెరుమాండ్ల యాకాంతం తండ్రి లక్ష్మీ నర్సు, 53 సంవత్సరాలు కులము గౌడు, కులవృత్తి తాగుడుకు బానిసై తాగిన మత్తులో ఇంటి వద్ద ఉన్న గుర్తుతెలియని గడ్డి మందు తాగగా అతనిని 108 ద్వారా ఎంజిఎంలో చేర్పించగా చికిత్స పొందుతూ 3. 8. 2025 రోజు ఉదయం 10.55 నిమిషాలకు మరణించినాడు అనే మృతుని భార్య ఇచ్చిన దరఖాస్తు మీద పర్వతగిరి పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనదని పర్వతగిరి ఎస్ఐ బి.ప్రవీణ్ తెలిపారు.

## బిసి రిజర్వేషన్ బిల్లుకు సహకరించాలి

- బిసి జిల్లా ఇంచార్జి విజయగిరి సమ్మయ్య



**మల్హర్, ఆగష్టు 03(జనంసాక్షి):** ఢిల్లీలో ఆగస్ట్ 5,6,7న జరిగే బీసీ బిల్లు ధర్నాకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి అని భూపాలపల్లి జిల్లా జాతీయ బీసీ సంఘం జిల్లా ఇంచార్జి విజయగిరి సమ్మయ్యనాయి అన్నారు.బీసీ సంఘాల సమావేశంలో మాట్లాడుతూ స్థానిక సంస్థలు42% రిజర్వేషన్ అమలకు పార్టీలన్నీ ఏకతాటిపై రావాలని పిలుపు నిచ్చారు.తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో 42 శాతం బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపారని అన్నారు. ఢిల్లీలో జరిగే బీసీ బిల్లు ధర్నాకు అన్ని రాజకీయ పార్టీలు హాజరై మద్దతు ప్రకటించాలి.బిసి బిల్లుకు అవసరమైన రాజ్యాంగ సవరణ చేసి రాష్ట్రపతి ఆమోదానికి సహకరించాలి అని అన్నారు.అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు బీసీ కుల సంఘాలు,బీసీ సంఘాలు అందరు హాజరై బీసీ బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని అన్నారు.ఈ కార్యక్రమం లోమండల బీసీ సంఘం నాయకులు,కాటారం యాదవ సంఘం అధ్యక్షులు గడ్డం చంద్రయ్య,యాదండ్ల గట్టయ్య,కో డారి చిన్న మల్లయ్య,యాద గట్టయ్య,అడ్డురి తిరుపతి బాపు,వెంకన్న నరేష్ జంగిడి సమ్మయ్య పాల్గొన్నారు.

## సుదర్శన భగవానుడే సర్వరక్షకుడు

- భక్తి శ్రద్ధలతో రెండవ సుదర్శన యాగం



**నిర్మల్ రూరల్,ఆగష్టు3(జనంసాక్షి):** సుదర్శన భగవానుడే సర్వ అభిష్ట కారకుడుని వేద పండితులు రామకన్నన్ తెలిపారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని బాలాజీవాడ శ్రీ అలివేలు మంగ దేవాలయంలో రెండవ మహా సుదర్శన యాగం వైభవంగా నిర్వహించారు.వేద మంత్రాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరిసింది.లోక కల్యాణం భక్తులు సంకల్పించిన శ్రేయస్సు కోసంశాస్త్రోక్తంగా హెూమ క్రతువును నిర్వహిస్తున్నామన్నారు. సాక్షత్ లక్ష్మీ నారాయణుని కుడి చేతిలో వేంచేసి వుండే ఈ సుదర్శనం అత్యంత మహిమన్వితమైందని వివరించారు.ఆయా అవతారాలలో సుదర్శనుడు ఆయా ఆయుధా లతో లోక సంరక్షణ చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్త, ప్రముఖ కాంట్రాక్టర్ లక్కడి జగన్మోహన్ రెడ్డి,ధర్మకర్తలు ధనాని వాల పరివారం, దేవర కోట మాజీ ఛైర్మన్ ఆమేడ శ్రీధర్,డాక్టర్ ప్రవీణ్,గంధం సుధాకర్,పూసల శ్రీకాంత్, అనిల్ ధనానివల,గోనె రాజు,పతికే రమేష్ రాజశేఖర్,శ్రీహరి,శేఖర్, పద్మ,ఎ. విజయలక్ష్మి, అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.భక్తులకు యాగ సమితి నిర్వాహకులు అన్ని సౌకర్యాలను కల్పించారు.అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు

## కోటగుళ్లలో జిల్లా ప్రధాన ఆసుపత్రి

### సూపరింటెండెంట్ దంపతుల పూజలు



**గణపురం, ఆగష్టు 03(జనంసాక్షి):** కాకతీయుల కళా క్షేత్రం భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో శ్రావణమాసం ఆదివారం పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు కుటుంబ సమేతంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారుపూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా గోశాలలో పనిచేస్తున్న గణేష్ కు మూడు నెలల వేతనం రూ. 15 వేలు నవీన్ కుమార్, సుమతి దంపతులు అందజేశారు.

### కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్

## పంతకాని తిరుమల సమ్మయ్య సన్మానం



**కాళేశ్వరం , ఆగస్టు 03, (జనంసాక్షి):** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆశీస్సులతో ఇటీవల కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పంతకాని తిరుమల సమ్మయ్య తాజాగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారిని మాజీ ఎంపీపీ గుర్సింగ బాపు,మాజీ సర్పంచ్ జాడి సురేందర్,యూత్ కాంగ్రెస్ నాయకులు కొండగొర్ల సంతోష్, కనుకునూర్ కాంగ్రెస్ నాయకులు పులిశ రాజులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గృహప్రవేశానికి హాజరైనా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



**మల్హర్, ఆగష్టు 03(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మలహర్ రావు మండలంలోని పెద్దతుండ్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షులు బండ రాజ్ కుమార్ - లత నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారికీ శుభాకాంక్షలు తెలిపిన మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి,మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధుకర్. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గోనె శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, బిఆర్ఎస్ నాయకులు అజ్మీరా బాలాజీ, జక్కుల లక్ష్మణ్, నారా సమ్మయ్య, మందపల్లి శ్రీధర్, నారా రవి, అజ్మీరా దేవేందర్, పాల్గొన్నారు.

## సబ్‌జైల్లో స్నేహితుల దినోత్సవం వేడుకలు

- **సబ్ జైలర్ మల్లెల శ్రీనివాస్ రావు**

**మహబూబాబాద్ ప్రతినిధి, ఆగస్టు 03 (జనంసాక్షి):** మహబూబాబాద్ సబ్ జైల్లో ఘనంగా ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది జైలు సిబ్బంది ఒకరినొకరు ఆప్యాయంగా స్నేహబంధం కంకణాలు కట్టుకున్నారు అనంతరం మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈసందర్భంగా జైలర్ మల్లెల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యుత్తమమైన బంధం స్నేహ బందమని కులమత ప్రాంత భాషా బేధాలకు తావివ్వని బంధమే స్నేహమని వారు అన్నారు యుగాలనాడే సాక్షాత్తూ శ్రీకృష్ణ పరమాత్ముడు కుచేలుడు స్నేహబందం విలువ తెలిపిన విషయన్ని మరవకూడదని సమాజంలో అరమరికలు లేని స్నేహం మానవాళి అభ్యున్నతికి దిక్సూచి అని అన్నారు.




# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోతుంది

- **కాంగ్రెస్ ఎన్నికల హామీలైన 6 గ్యారంటీలను అమలు చేయాలి**
- **సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్**

**మంచిర్యాల ప్రతినిధి ఆగష్టు 3 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ పై నమ్మకంతో ప్రజలు అధికారంలోకి తీసుకొస్తే ప్రజల విశ్వాసాన్ని కోల్పోతుందని, ప్రజలు ఆశించిన స్థాయిలో ప్రభుత్వ పనితీరు ముందుకు కొనసాగడం లేదని విమర్శించారు ఆదివారం నాడు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఖలీందర్ అలీ ఖాన్ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గం ,మండల కార్యదర్శుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ మాట్లాడుతూ....కాంగ్రెస్ ఎన్నికల హామీ 6 గ్యారెంటీ లను అమలు చేయాలని, గృహ జ్యోతి దరఖాస్తు లు ఆన్లైన్ ప్రారంభించాలని, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 ఇవ్వాలని పేర్కొన్నారు .వృద్ధుల చేయూత పథకం పెన్షన్‌లు 4000 , ఆరోగ్య భద్రత 10 లక్షలు అమలు చేయాలి.సదరం సర్టిఫికెట్ ల గడువు ముగిసిన వారు పెన్షన్ లు రాక ఇబ్బందులు పడుతున్నారని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలుచేయాలని ఆన్ కోరారు.రాష్ట్ర మహాసభలు ఆగస్టు 19 నుండి 22 వరకు మేడ్చల్‌లో జరుగనున్నాయి ఈ మహాసభల ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్,జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు,మిట్టపల్లి వెంకటస్వామి, బోల్లం పూర్ణిమ,రేగుంట చంద్రశేఖర్,చిప్ప నర్సయ్య,దాగం మల్లేష్, జోగుల మల్లయ్య, మిట్టపల్లి శ్రీనివాస్,ఇప్పకాయల లింగయ్య ,కారుకూరి నగేష్, లింగం రవి,రేగుంట చంద్రకళ,జిల్లా సమితి సభ్యులు నెన్నెల సమ్మయ్య,బొంతల లక్ష్మీనారాయణ, దేవీ పోచన్న, ఆడేపు రాజమౌళి, కొండు భాణేష్,అందే పురుషోత్తంలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకుడు

**నెరడిగొండ ఆగస్టు3(జనంసాక్షి):** బిఆర్ఎస్ పార్టీ మాటలకే పరిమితమైందని,బిఆర్ఎస్ మళ్ళీ అధికారంలో రావడమనేది కలగానే మిగులుతుందని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు.మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సమక్షంలో సోనాల మండలంలోని చింతలబోరి గ్రామ బిఆర్ఎస్ నాయకుడు జోగి సమాజ్ అధ్యక్షుడు నాగనాథ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి పార్టీ కండువా కప్పిఆడే గజేందర్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గ అభివృద్ధి ఆడే గజేందర్ తోనే సాధ్యమని, వారి చేస్తున్న అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు.ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అద్భుతం అని అభివృద్ధిలో భాగస్వామ్యం అవడానికి కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ మళ్ళీ అధికారంలో రావడం కలానే అని,రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పేదవారికి చేరుతున్నాయని,కాంగ్రెస్ పార్టీతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ పార్టీలో చేరిన నాగనాథ్ వారికి సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతలబోరి మాజీ సర్పంచ్ బుర్కే రాందాస్,నాయకులు కేంద్రే మాధవ్ రావు పటేల్, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, యండి సద్దాం, గజ్జెల అశోక్, బోథ్ నియోజక వర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బీఈడ్ అభ్యర్థులకు పిఎస్ హెచ్‌ఎం ప్రమోషన్‌కు అవకాశం ఇవ్వాలి-పీఆర్టీయు

**నెరడిగొండ ఆగస్టు3(జనంసాక్షి):** రాష్ట్ర విద్యాశాఖలో ప్రస్తుతం చేపడుతున్న ప్రమోషన్ లలో భాగంగా పిఎస్ హెచ్ ఎం కొరకు డీఎడ్ మాత్రమే కాకుండా బిఎడ్ అర్హతతో ఉపాధ్యాయ ఉద్యోగంలో నియామకం అయిన అభ్యర్థులకు కూడాపీఎస్ హెచ్ ఎం పోస్టుకు అర్హత కల్పించాలని పీఆర్టియు తెలంగాణ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆడే నూర్ సింగ్,నర్ర నవీన్ యాదవ్‌లు కోరారు .ఆదివారం రోజున హైద్రాబాద్ లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ ఒకే స్కూల్‌లో పని చేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయుల్లో ఒకరు బిఎడ్ మరొకరు డీఎడ్ అర్హతలతో నియామకం అయ్యారు. కానీ బిఎడ్ అర్హతతో నియమితులైన ఉపాధ్యాయుడు సీనియర్ ఉండగా డీఎడ్ అర్హత గల ఉపాధ్యాయుడు జూనియర్‌గా ఉన్నారు.కానీ ప్రస్తుత ప్రమోషన్‌లలో పిఎస్‌హెచ్ ఎం ప్రమోషన్‌కు జూనియర్ ఉపాధ్యాయుడైన డీఎడ్ అర్హత గల ఉపాధ్యాయుడే పిఎస్ హెచ్‌ఎంగా ప్రమోషన్ తీసుకుంటే బిఎడ్ అర్హత గల సీనియర్ ఉపాధ్యాయుడు జూనియర్ కింద పనిచేయాల్సి ఉంటుందని,కావున ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ఆలోచించి పీఎస్‌హెచ్‌ఎం ప్రమోషన్‌కు నిబంధనలను సవరించాలని పీఆర్టియు తెలంగాణ అదిలాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆడే నూర్ సింగ్ నర్రా నవీన్ యాదవ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టల్ గౌడ్ పేర్కొన్నారు.



## పూర్వ విద్యార్థుల మహాసమ్మేళన



**శ్రీరాంపూర్(జనంసాక్షి):** శ్రీరాంపూర్‌లోని భగత్ సింగ్ విద్యామందిర్ వ్యవస్థాపకుడు కీర్తి శేషులు వానమామలై సత్యనారాయణ చారి జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు పద్మజ,కుమారుడు వానమామలై కళాప్రవీణ్, కూతురు వైజయంతి మాల ఆధ్వర్యంలో 1983 నుంచి 2013 బ్యాచ్ ఉపాధ్యాయ ,విద్యార్థు లతో మహా సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. మొదటగా శ్రీరాంపూర్ సంత నుండి భగత్ సింగ్ విద్యా మందిర్ పాఠశాల వరకు పూర్వ విద్యార్థులు ర్యాలీని నిర్వహించారు. ఆత్మీయ సమ్మేళనంలో సత్యనారాయణ చారి వ్యక్తిత్వాన్ని చూపిస్తూ పాఠశాల సావనీర్ ను ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ సత్యనారా యణ చారి సార్ 1983వ సంవత్సరంలో స్కూల్ ని స్థాపించి ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తులకు తోడుగా నిలిచారని కొనియాడారు.

## డ్యాన్స్ కలలే ఆరోగ్యానికి ఆనందం

**కాటారం ఆగస్టు 3 (జనంసాక్షి) :** డాన్స్ కలలో రాణిస్తే ఆరోగ్యంతో పాటు ఆదరాభిమానాలు అందుతాయని కాటారం వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమయ అన్నారు. ఈరోజు కాటారం మండల కేంద్రం గారెపల్లి జక్కు నరసింహ కాలనీలో ఏడి కె డ్యాన్స్ అకాడమీని ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారి బాలబాలికలంతా క్రమం తప్పకుండా నృత్యంలో శిక్షణ తీసుకుంటే బంగారు భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. గొప్ప కళాకారులంతా సాధనతోనే మహోన్నతులుగా తీర్చిదిద్దబడ్డారని అన్నా రు. మాస్టర్ రాకేష్ మరియు డ్యాన్స్ అకాడమీ నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఐతశకుంతల ,భూపెల్లి రాజు,బాపు,రాజు, లింగయ్య, మహేష్,సమ్మయ్య, బాల బాలికలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

